# Department of Microbiology, AIIMS, Bibinagar observes 'World Antimicrobial Awareness Week'

## యాంటీ మైక్రోబయల్‌పై అవగాహన



పరిశోధనలతో కూడిన ముగ్గులను పరిశీలిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, వైద్యులు

బీబీనగర్ : ప్రపంచ యాంటీ మైక్రోబయల్ అవగాహన్ వీక్ సదస్సును బుధవారం బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో నిర్వహించారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్‌ను నివారించడంపై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. జిల్లాలోని మూసీ పరీవాహకంలో నీటి కాలుష్యం ఉన్నందున జంతువులు, మనుషులపై పరిశోధనలు చేస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. అనంతరం మెడికల్ విద్యార్థులు పరిశోధనలతో కూడిన రంగవల్లులు వేసి అవగాహన కల్పించారు, కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్‌నారంగ్, ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ నితిన్‌జాన్, రీసెర్చ్ ప్రొఫెసర్ సంగీతసంపత్, వెటర్నిటీ బయెలాజికల్ రీసెర్చ్ డాక్టర్ సునీత, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

### వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటన



విద్యార్థులకు వివరాలు తెలియజేస్తున్న పీడీ

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు బుధవారం సదర్శించారు. విద్యార్థులకు ప్రాథమిక చికిత్స, అంటు వ్యాధుల నివారణ, పోషకాహార లోపం, సమతుల ఆహారం, యోగా తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరం కిచెన్‌షెడ్, మధ్యాహ్న భోజనం, మెనూ, క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆయా అంశాలపై వారికి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ స్టాలిన్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉపేంద్ర, డాక్టర్లు క్రాంతికుమార్, చంద్రలేఖ, రవినాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులను సంప్రదించకుండా మందులు వాడొద్దు

బీబీనగర్, న్యూస్‌టుడే: యాంటీ బయోటిక్స్ వినియోగంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక మార్పులు వచ్చాయని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. ప్రపంచ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్‌ని పురస్కరించుకొని బీబీ నగర్ ఎయిమ్స్‌లో యాంటీమైక్రో బయల్ రెసిస్టెన్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాంటీ బయోటిక్స్ ఎలా ఉపయోగిస్తున్నాం.. ఎలా దుర్వినియోగం చేస్తున్నామనే దానిపై చర్చించారు. ఈ సందర్భంగా



**యాంటీ మైక్రోబయల్‌పై విద్యార్థులు వేసిన రంగోలిని పరిశీలిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

ఆయన మాట్లాడుతూ బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలింధ్రాలు, పరాన్నజీవులు కాలక్ర మేణా మారినప్పుడు, మందులకు స్పందించనప్పుడు యాంటీ మైక్రోబయల్ రెసి స్టెన్స్ ఏర్పడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40 ఏళ్లలో యాంటీ బయోటిక్స్ వినియోగంలో మార్పులు వచ్చాయని తెలిపారు. అయినా వైద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని రిఫర్ చేయాల్సి వస్తోందన్నారు. ప్రజలు ఏదైన సమస్య వస్తే నేరుగా మెడికల్ హాల్‌కు వెళ్లి మందులు తీసుకుంటున్నారని.. వైద్యులను సంప్రదించకుండా మందులు వాడటం ప్రమాదకరమని తెలిపారు. యాంటీ మైక్రోబయల్ అవేర్‌నెస్‌పై విద్యార్థులకు రంగోలి, ఈ-పోస్టర్, వీడియో, మోడల్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై చేసిన ఆవిష్క రణలను వికాస్ భాటియా అడిగి తెలుసుకున్నారు. అకాడమిక్స్ డీన్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్, మైక్రోబయాలజీ విభాగం డాక్టర్ శ్యామల, అదనపు ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీజ్యోతి, ఎగ్జామినేషన్స్ డీన్ ప్రొఫెసర్ డీన్ నితిన్ జాన్, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ సంగీత, తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ బయోలాజికల్ అండ్ రీసెర్చ్ ఇని స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సునీత పాల్గొన్నారు.



# ఎయిమ్స్ లో మైక్రోబయాలజీ విభాగం,నవంబర్ 18-24న వరల్డ్ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్

తెలంగాణ న్యూస్:యాదాద్రి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ లో ఈరోజు మైక్రోబయాలజీ విభాగం, నవంబర్ 18- 24న వరల్డ్ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్ (WAAW)ని పురస్కరించుకుని 23-11-2022న "యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ టుగెదర్‌ను నివారించడం" అనే థీమ్‌తో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. రంగోలి, ఈ-పోస్టర్, వీడియో & మోడల్ మేకింగ్ పోటీలు వంటి అనేక కార్యక్రమాలు జరిగాయి, ఇందులో సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



డీన్ అకడమిక్స్, ప్రొఫెసర్ రాహుల్ నారంగ్, డీన్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ నితిన్ జాన్ & డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ సంగీతా సంపత్‌లతో కలిసి గౌరవ డైరెక్టర్ ప్రొ.వికాస్ భాటియా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ముఖ్యోపన్యాసం చేశారు.తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ బయోలాజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (TSVBRI) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. సునీత, జంతువులలో యాంటీమైక్రోబయల్ దుర్వినియోగం & ప్రతిఘటన మరియు మానవ ఆరోగ్యానికి సంబంధించిన సమస్యపై నిపుణుల ప్రసంగాన్ని అందించారు.

ఈ సందర్భంగా మైక్రోబయాలజీ విభాగంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ టి.లక్ష్మీజ్యోతి విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.ఎయిమ్స్ వాటికలో వచ్చిన ప్రముఖులు మందార మొక్కను నాటడంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ డాక్టర్ శ్యామల, డాక్టర్స్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సలహా లేకుండా మందులు వాడొద్దు



సదస్సును ప్రారంభిస్తున్న వికాస్ భాటియా

**● ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా**

బీబీనగర్, నవంబరు 23: వైద్యుల సలహా లేకుండా మందులు వాడొద్దని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా సూచించారు. బుధవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్‌ను పురస్కరించుకొని యాంటి మైక్రోబయల్ రెసిస్టెన్స్‌ను నివారించడం ఎలా అనే అంశంపై నిర్వహించిన సదస్సును ప్రారంభించి మాట్లాడారు. రసాయన పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ రసాయనాల వల్ల ఎదురయ్యే నష్టాలు, జంతువుల ద్వారా మానవులకు సోకే వ్యాధులపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని నీటి కాలుష్యం, జంతువులు, మనుషులపై పరిశోధన చేస్తున్నామని చెప్పారు. చాలా మంది ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు నేరుగా మెడికల్ షాపులకు వెళ్లి మందులు తెచ్చుకొని వాడుతున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు రంగోలి, ఈ పోస్టర్, వీడియో, మోడల్ మేకింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం డీన్ నితిన్ జాన్, రీసెర్చ్ డీన్ సంగీత సంపత్, తెలంగాణ స్టేట్ వెటర్నరీ బయోలాజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ బి సునీత, ఎయిమ్స్ అకాడమిక్ డీన్ రాహుల్ నారంగ్, ఎయిమ్స్ పీఆర్‌వో, మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.